**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:15 | సోమవారం ఆగస్ట్ 24, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి..

**ఒకరోజు ముందే యూట్యూబ్‌లో వీడియో పెట్టిన తల్లి**

- ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి
- ఐఫోన్ వివాదమే విషాదానికి కారణం
- ఘటనకు ఒకరోజు ముందు తల్లి వీడియో



2లో

## ప్రపంచంలో రక్తపుటేరుల వాసన పసిగట్టే 'డాల్ఫిన్'..!



ఓ గని ప్రపంచ వ్యాప్తంగా యుద్ధ విశ్లేషకులు, వ్యూహకర్తలను ఆందోళనకు గురి చేస్తోంది. ఎందుకంటే.. అది తెరుచుకొని.. తవ్వకాలు మొదలుపెడితే ప్రపంచంలో ఏదో ఒక చోట భారీ యుద్ధం తప్పదు. ప్రపంచంలో అత్యంత వినాశకర యుద్ధాల వేళ ఈ గని తెరుచుకొంది. పేజి 2లో ▶

## అందుకే.. ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్‌ను చంపేశాం: గోల్డీబ్రార్



2లో

# కొన్ని గంటల్లో హైదరాబాద్‌కు వస్తున్నా..

## అన్ని అంశాలపై మాట్లాడతా: సీఎం రేవంత్



- రేవంత్ అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరణ
- రాజకీయ కారణాలతోనే అనుమతి ఇవ్వలేదన్న సీఎం
- బోస్టన్ పర్యటన రద్దు
- విదేశీ వ్యవహారాల శాఖ అనుమతి నిరాకరణ
- ఖర్గేకు రేవంత్ కృతజ్ఞతలు
- లండన్ పర్యటన విజయవంతం
- మరికొన్ని గంటల్లో హైదరాబాద్‌కు రాక
- హైదరాబాద్‌కు వచ్చాక పూర్తి వివరాలు వెల్లడిస్తానన్న సీఎం

రాజకీయ కోణంలోనే తన అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అనుమతి నిరాకరణ నేపథ్యంలో అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లలేకపోతున్నట్లు చెప్పారు. ఈ మేరకు 'ఎక్స్'లో రేవంత్ పోస్ట్ పెట్టారు."రాజకీయ కారణాల రీత్యా నా అమెరికా పర్యటనకు విదేశీ వ్యవహారాల శాఖ అనుమతి నిరాకరించింది. ఈ నేపథ్యంలో అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లలేకపోతున్నా. విదేశీ పర్యటన అంశంలో నాకు మద్దతుగా నిలిచిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కృతజ్ఞతలు. పేజి 2లో ▶

## ఆటో కార్మికులు సమ్మెను వెనక్కి తీసుకోవాలి: మంత్రి పొన్నం

**తెలంగాణలో ఆటోల సమ్మెకు పిలుపు**

- సమ్మె విరమించాలని మంత్రి పొన్నం విజ్ఞప్తి
- ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు
- ఛార్జీల పెంపుపై ప్రత్యేక కమిటీ
- కార్మికులు, రవాణా అధికారులతో చర్చ
- పాత ఆటోల స్క్రాపింగ్‌కు సహకారం
- ఎలక్ట్రిక్ ఆటోలను ప్రోత్సహిస్తాం
- డీజిల్, పెట్రోల్ ఆటోలకు కొత్త రెట్రోఫిట్ పథకం
- గ్రామీణ ఆటో కార్మికుల సమస్యలపై దృష్టి



కోహెడ: అర్ధరాత్రి నుంచి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆటోల సమ్మెకు కార్మిక సంఘం నేతలు పిలుపునిచ్చారు. ఈ ఆటోల సమ్మె నిర్ణయంపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. పేజి 2లో ▶

## భోగాపురం విమానాశ్రయం నుంచి చంద్రబాబు తొలి ప్రయాణం

అమరావతి: ఇటీవల ప్రారంభమైన భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి సీఎం చంద్రబాబు తొలిసారి ప్రయాణించారు. విశాఖలో బ్రిక్స్ సదస్సు పూర్తి చేసుకొన్న అనంతరం భోగాపురం వెళ్లారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో ఉన్నతాధికారులతో కలిసి గన్నవరం చేరుకున్నారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి విమాన సర్వీసులు అధికారికంగా ప్రారంభమయ్యాక అక్కడి నుంచి తొలిసారి చంద్రబాబు ప్రయాణించారు.








## 24 నుంచి 26 వరకు వెంకయ్య నాయుడు పర్యటన

- నెల్లూరు జిల్లాలో మూడు రోజుల పర్యటన
- 24న స్వర్ణభారత్ ట్రస్ట్‌కు రాక
- చౌటపాలెం కల్యాణోత్సవంలో పాల్గొననున్న వెంకయ్య
- 25న వై.ఆర్. జూనియర్ కళాశాల స్వర్ణోత్సవాలు
- 26న గూడూరు రైల్వే స్టేషన్‌కు చేరిక
- అక్కడి నుంచి పెరంబూరుకు ప్రయాణం



2లో

## శంషాబాద్‌లో మద్యం మత్తులో హాల్‌చల్..

**ప్రయాణికుడిని వదిలేసి వెళ్లిన విమానం**



2లో

## ఆడుకునేందుకు స్నేహితుల ఇంటికి వెళ్లి.. లిఫ్ట్‌లో చిక్కుకుని బాలిక మృతి

సత్తెనపల్లి: పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో విషాదం చోటుచేసుకుంది. పట్టణంలోని కొత్తపేటలో లిఫ్ట్‌లో ఇరుక్కుని రేవతి (12) అనే బాలిక మృతిచెందింది. ఆడుకునేందుకు స్నేహితుల ఇంటికి వెళ్లగా ఈ ఘటన చోటుచేసుకుంది.

పేజి 2లో ▶



# సంపాదకీయం

## రేవంత్ తేల్చుకోవాలి!

క్షేత్ర స్థాయిలో కదన కుతూహలంతో ముందుకు దూకుతున్న భారత రాష్ట్ర సమితిని ఎదుర్కోవడం ఎలా? అని ఆలోచించకుండా అంతర్గత కుమ్ములాటలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఏవగింపు ఏర్పడితే అందుకు ఎవరిది బాధ్యత? ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్.. ఇలా ఒకరి తర్వాత ఒకరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు ఎక్కుపెట్టడం యాదృచ్ఛికమని భావించలేని పరిస్థితి!

కాంగ్రెస్‌లో ఎంత మంది సీనియర్లు ఉన్నప్పటికీ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురాలేక పోయారు. కేసీఆర్‌కు తానే ప్రత్యామ్నాయం అన్న నమ్మకాన్ని ప్రజల్లో కల్పించడంలో రేవంత్ రెడ్డి సక్సెస్ అవడంతో ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.

రేవంత్ రెడ్డిని కాదనుకుంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని తెలిసి కూడా అధిష్ఠానం ఆయనకు స్వేచ్ఛను ఇవ్వకుండా సీఎంపై ఫిర్యాదు చేస్తున్న వాళ్లను ప్రోత్సహించింది. రేవంత్ రెడ్డి కూడా కాంగ్రెస్ సంస్కృతికి తగ్గట్టుగా తనను తాను మలచుకొనే ప్రయత్నం చేయలేదు. ఒక నాయకుడిగా అవసరమైన పరిణతిని ప్రదర్శించలేదు.

బీఆర్ఎస్, వైసీపీ ఏకమై రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా కుట్ర చేస్తున్నాయని ముఖ్యమంత్రి వర్గీయులు భావిస్తున్నారు. తెలంగాణలో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలహీనపడాలి. కాంగ్రెస్ పార్టీ బలహీనపడటం కంటే రేవంత్ రెడ్డి బలహీనపడటమే బీఆర్ఎస్‌కు ముఖ్యం. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి విఫలమైతే తమ పార్టీకి తిరుగు ఉండదని బీఆర్ఎస్ ముఖ్యులు అభిప్రాయపడుతున్నారు. ఈ కారణంగానే కేసీఆర్, జగన్ రెడ్డికి చెందిన సొంత పత్రికలు కూడా రేవంత్ రెడ్డినే టార్గెట్ చేస్తున్నాయి.

ఈ పరిస్థితికి అడ్డుకట్ట వేయవలసిన బాధ్యత సీఎం రేవంత్ రెడ్డిపైనే కాదు కాంగ్రెస్ అధిష్ఠానంపై కూడా ఉంది. పార్టీలో క్రమశిక్షణ నెలకొనడానికి కాంగ్రెస్ అధిష్ఠానం దృఢ నిశ్చయంతో వ్యవహరించాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నమ్మకం లేకపోతే ఆ విషయం చెప్పి, ఆయనను తప్పించి మరొకరిని ముఖ్యమంత్రిని చేయాలి. అలా కాదనుకుంటే రేవంత్ రెడ్డికి తగిన స్వేచ్ఛ ఇవ్వాలి. సీఎంకు అండగా నిలబడాలి.

అంతేగానీ సాచివేత ధోరణిని ప్రదర్శించడం వల్ల పరిస్థితి చేయి దాటిపోతుంది. ప్రజల్లో ఇప్పటికే ప్రభుత్వ వ్యతిరేకత విస్తరిస్తోంది. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్‌లో అంతర్గత పోరు ముదిరితే పార్టీ మళ్లీ అధికారంలోకి రాదన్న భావన మరింత బలపడుతుంది.

రేవంత్ కూడా ఈ పరిస్థితిని అధిగమించడానికి తనను తాను సంస్కరించుకోవాలి. ఆయన వెంటనే ఆత్మపరిశీలన చేసుకోవాలి. తనవైపు తప్పులు జరిగి ఉంటే వాటిని సరిదిద్దుకోవాలి. ప్రభుత్వ వ్యవహారాల్లో సీఎం సోదరుల జోక్యం ఎక్కువగా ఉంటోందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇందులో నిజం ఉంటే తన సోదరులను కట్టడి చేయడానికి రేవంత్ చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ వ్యవహారాల్లో తన సోదరుల జోక్యానికి అడ్డుకట్ట వేయగలిగితే రాజకీయ ప్రత్యర్థులే కాదు–పార్టీలోని అంతర్గత శత్రువులకూ విమర్శలు చేయడానికి అవకాశం ఉండదని సీఎం గుర్తించాలి.

నిజానికి రాష్ట్ర కాంగ్రెస్‌లో ఆయనకు ప్రత్యామ్నాయ నాయకుడు లేరు. ముఖ్యమంత్రి కావాలని చాలా మందికి కోరిక ఉండవచ్చు గానీ రేవంత్‌కు ప్రత్యామ్నాయం అని చెప్పుకోదగిన నాయకులు కాంగ్రెస్‌లో ఉన్నారా? అంటే చెప్పడం కష్టమే. పార్టీపైనా, ప్రభుత్వంపైనా పట్టు పెంచుకోవడానికి ఆయన కఠినంగా వ్యవహరించాలి. తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ అన్న సుమతీ శతకం రాజకీయాలలో కుదరదు. సమస్యల నుంచి దూరంగా పారిపోకూడదు.

సీఎం అంటే మంత్రులు, ఎమ్మెల్యేలలో గౌరవం లేదా భయం ఉండాలి. ఈ రెండింటిలో ఏదో ఒకటి లేనప్పుడు ఆ పదవిలో కొనసాగినా ఒకటే, కొనసాగకపోయినా ఒకటే. ఈ వాస్తవాన్ని గుర్తించి దృఢచిత్తంతో వ్యవహరించి బలమైన నాయకుడిగా ఎదగడమా? లేదా? అన్నది రేవంత్ అనుసరించబోయే వైఖరిని బట్టి ఉంటుంది.

తెలంగాణ కాంగ్రెస్‌లో ఈ లొల్లి ఏంది? ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినప్పటికీ అధికారంలోకి రావడానికి తొమ్మిదిన్నరేళ్లు వేచి చూసిన కాంగ్రెస్ పార్టీలో పాత సంస్కృతి పోలేదా? లేక తెరవెనుక ఏమైనా జరుగుతోందా? ముఖ్యమంత్రిగా దాదాపు మూడేళ్లు పూర్తిచేసుకోబోతున్న రేవంత్‌రెడ్డి బలమైన నాయకుడిగా ఎదగలేదా? కాంగ్రెస్ పార్టీలో తాజాగా చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆ పార్టీ సంస్కృతిలో భాగమేనా? లేక ముఖ్యమంత్రి వర్గీయులు ఆరోపిస్తున్నట్టుగా వీటి వెనుక కుట్ర ఏమైనా ఉందా? పార్టీ గడ్డు పరిస్థితుల్లో ఉన్నప్పుడు నాయకత్వ బాధ్యతలు చేపట్టి పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించిన రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ కొంత మంది కాంగ్రెస్ నేతలు అంగీకరించలేకపోవడానికి కారణం ఏమిటి? ఈ పరిస్థితికి కాంగ్రెస్ అధిష్ఠానం బాధ్యత ఎంత? ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాధ్యత ఎంత? క్షేత్ర స్థాయిలో కదన కుతూహలంతో ముందుకు దూకుతున్న భారత రాష్ట్ర సమితిని ఎదుర్కోవడం ఎలా? అని ఆలోచించకుండా అంతర్గత కుమ్ములాటలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఏవగింపు ఏర్పడితే అందుకు ఎవరిది బాధ్యత? ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్.. ఇలా ఒకరి తర్వాత ఒకరు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు ఎక్కుపెట్టడం యాదృచ్ఛికమని భావించలేని పరిస్థితి! తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీకి ఈ దుస్థితి ఏమిటి? రాయలసీమకు చెందిన రాజశేఖరరెడ్డి నాయకత్వంలో కిక్కురుమనకుండా పనిచేసిన తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు తమ ప్రాంతానికే చెందిన రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఎందుకు ఆమోదించలేకపోతున్నారు? ఈ క్రమంలో ఆత్మపరిశీలన చేసుకోవలసింది రేవంత్‌రెడ్డా? లేక కాంగ్రెస్ అధిష్ఠానమా? అన్నది ఇప్పుడు చూద్దాం. 2023లో ఎన్నికలు జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రాజకీయ పరిశీలకులకు గానీ, కాంగ్రెస్ నాయకులకు గానీ నమ్మకం లేదు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను దీటుగా ఎదుర్కొనే సత్తా రేవంత్‌రెడ్డికి మాత్రమే ఉందన్న నమ్మకంతో కాంగ్రెస్ అధిష్ఠానం ఆయనకు పీసీసీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆయనపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అదే సమయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి బండి సంజయ్‌ను తొలగించింది. ఈ పరిణామం రేవంత్‌రెడ్డికి కలిసొచ్చింది. కేసీఆర్ పోకడల పట్ల విముఖంగా ఉన్న ప్రజలు ప్రత్యామ్నాయ నాయకుడిగా రేవంత్‌రెడ్డిని ఎంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేనా? సచ్చేనా? అన్న అనుమానంతో ఆ పార్టీలో బడా నాయకులుగా చలామణి అవుతున్న కొందరు అప్పటికే భారత రాష్ట్ర సమితిలో చేరిపోవడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. అయితే అందివచ్చిన అవకాశాన్ని వదులుకోకూడదన్న పట్టుదలతో పీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి అప్పులు చేసి మరీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు ఆర్థిక సాయం చేశారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉండకపోతే రేవంత్‌రెడ్డి పరిస్థితి ఏమిటి? అని అప్పట్లో ఆయన అనుచరులు ఆందోళన చెందారు కూడా! ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ముఖ్యమంత్రి పదవి కోసం కొందరు ప్రయత్నించినప్పటికీ రాహుల్‌గాంధీ ఆశీస్సులతో రేవంత్‌రెడ్డి పెద్దగా ఆటంకాలు లేకుండానే ముఖ్యమంత్రి అయ్యారు. అయితే కాంగ్రెస్ పార్టీకి సంబంధించినంత వరకు జూనియర్ అయిన రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి ఇప్పటికీ కొందరు సీనియర్లు మొరాయిస్తూనే ఉన్నారు. సీనియారిటీ ముఖ్యమా? సమర్థత ముఖ్యమా? అంటే ఎవరైనా సమర్థతకే ఓటు వేస్తారు. కాంగ్రెస్‌లో ఎంత మంది సీనియర్లు ఉన్నప్పటికీ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురాలేకపోయారు. కేసీఆర్‌కు తానే ప్రత్యామ్నాయం అన్న నమ్మకాన్ని ప్రజల్లో కల్పించడంలో రేవంత్‌రెడ్డి సక్సెస్ అవడంతో ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అధిష్ఠానం తన సహజ లక్షణమైన ఢిల్లీ పెత్తనాన్ని వదులుకోలేకపోవడం,

## కొన్ని గంటల్లో హైదరాబాద్‌కు వస్తున్నా..

మొదటిపేజీ తరువాయి

లండన్ పర్యటనను విజయవంతంగా ముగించుకున్నాను. మరికొన్ని గంటల్లో హైదరాబాద్‌కు వస్తున్నా. అక్కడికి వచ్చాక మిగిలిన అంశాలపై మాట్లాడతా. గత మూడు రోజులుగా పార్టీ, నేతలు, ప్రజల నుంచి లభించిన అద్భుతమైన మద్దతుకు కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఆటో కార్మికులు సమ్మెను వెనక్కి తీసుకోవాలి: మంత్రి పొన్నం

మొదటిపేజీ తరువాయి

ఆదివారం సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరంలో 'పల్లె పల్లెకు పొన్నం అన్న, పల్లె పల్లెల్లో ప్రజాపాలన' కార్యక్రమంలో భాగంగా ఆయన విలేఖరులతో మాట్లాడారు. సమస్యలను పరిష్కరిస్తామని, సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. "ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తున్నాం. 2015 తర్వాత ఆటో ఛార్జీలు పెంచలేదు. పెరిగిన ఖర్చులు పరిగణనలోకి తీసుకుని ఛార్జీల పెంపుపై ప్రత్యేక కమిటీ వేస్తాం. ఇందులో ఆటో కార్మికుల ప్రతినిధులు, రవాణా అధికారులను భాగస్వామ్యం చేస్తాం. అన్ని అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకుంటాం. పాత ఆటోలను స్క్రాప్ చేసి.. ఎలక్ట్రిక్ ఆటోల కొనుగోలుకు ప్రభుత్వం సహకరిస్తుంది. దశల వారీగా ఎలక్ట్రిక్ ఆటోలను ప్రోత్సహించడమే మా లక్ష్యం. గ్రామాల్లోని ఆటో కార్మికుల సమస్యలు పరిగణనలోకి తీసుకుంటాం. డీజిల్, పెట్రోల్ ఆటోలను రెటిరోఫిట్‌మెంట్‌కు కొత్త పథకం తెస్తాం" అని తెలిపారు.

## శంషాబాద్‌లో మద్యం మత్తులో హల్‌చల్..

మొదటిపేజీ తరువాయి

శంషాబాద్: మద్యం మత్తులో ఓ ప్రయాణికుడు హల్‌చల్ చేసిన ఘటన శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఆదివారం చోటు చేసుకుంది. విమానాశ్రయం అధికారుల వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి విమానంలో వారణాసి వెళ్లేందుకు టికెట్ తీసుకున్నాడు. తీవ్రమైన మద్యం మత్తులో విమానాశ్రయానికి చేరుకున్నాడు. అతి కష్టం మీద బోర్డింగ్ ప్రక్రియ పూర్తి చేసుకుని విమానం ఎక్కుతున్న క్రమంలో తూలుతుండడమే కాకుండా సిబ్బందితో దురుసుగా ప్రవర్తించాడు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎయిర్‌లైన్స్ ప్రతినిధులు ఆ ప్రయాణికుడిని వదిలేసి వెళ్లిపోయారు.

## ఆడుకునేందుకు స్నేహితుల ఇంటికి వెళ్లి.. లిఫ్ట్‌లో చిక్కుకుని బాలిక మృతి

మొదటిపేజీ తరువాయి

ఇంటి యజమానులు ఇటీవలే నూతనంగా లిఫ్ట్ ఏర్పాటు చేశారు. బాలిక మృతిపై తల్లిదండ్రుల ఆందోళనకు దిగారు. సత్తెనపల్లి డీఎస్పీ చైతన్య ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. రేవతి మృతిపై విచారణ చేపట్టారు.

## ఏపీ లిక్కర్ రవాణా కేసు..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో ఈడీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మద్యం రవాణా టెండర్లలో అక్రమాలు, నగదు లావాదేవీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. అరెస్ట్ అనంతరం వైద్యపరీక్షల నిమిత్తం కారుమూరిని ఈడీ అధికారులు ఆస్పత్రికి తరలించారు.

ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితులు అరెస్టు అయ్యారు. అరెస్టు అయిన వారిలో కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు సునీల్ కుమార్, ఏపీ బేవరేజెస్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి, రాజ్‌కెసిరెడ్డి ఉన్నారు. లిక్కర్ రవాణా టెండర్లలో సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్‌ను ఫ్రంట్ కంపెనీగా ఉపయోగించినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఈ కేసులో హవాలా లావాదేవీలపై కూడా దర్యాప్తు ముమ్మరం చేసింది.

## పార్టీ లైన్ దాటి మాట్లాడితే కఠిన చర్యలు: మహేశ్‌కుమార్ గౌడ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కాంగ్రెస్ నేతలు ఎవరైనా పార్టీ నియమాలు దాటితే కఠిన చర్యలు తప్పవని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఏమైనా సమస్యలుంటే పార్టీలో అంతర్గతంగా చెప్పుకోవాలని.. దీనికోసం వివిధ కమిటీలు ఉన్నాయని చెప్పారు. అవసరమైతే దిల్లీ వెళ్లి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌కు చెప్పుకోవచ్చన్నారు. అంతేకానీ పార్టీ లైన్ దాటి బహిరంగ విమర్శలు చేయొద్దని హితవు పలికారు. ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ పరిశీలన తర్వాత మంత్రి కొండా సురేఖపై చర్యలు ఉంటాయని మహేశ్‌గౌడ్ తెలిపారు. బీఆర్ఎస్, భాజపాలా తమది నియంతృత్వ పార్టీ కాదన్నారు. మాట్లాడటానికి పార్టీలో ప్రజాస్వామ్య స్వేచ్ఛ ఉంటుందని.. కానీ ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే మాత్రం చర్యలు ఉంటాయని చెప్పారు.

కొండా సురేఖ కుమార్తె వ్యాఖ్యలతో పార్టీకి నష్టం జరుగుతోందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. "ముందు పార్టీ.. ఆ తర్వాతే వ్యక్తులు. పార్టీని కాపాడే బాధ్యత అందరిపై ఉంది. ఎవరైనా లైన్ దాటి మాట్లాడితే చర్యలు తప్పవు. పార్టీ అంతర్గత వ్యవహారాలు ప్రతిపక్షాలకు ఆయుధంగా మారుతున్నాయి. కొండా సురేఖపై కుట్ర చేయాల్సిన అవసరం ఎవరికీ లేదు. చిన్నారెడ్డికి కూడా నోటీసు ఇచ్చారు. సురేఖపై ఏ నిర్ణయమైనా పార్టీ తీసుకుంటుంది" అని వాకిటి శ్రీహరి అన్నారు.

## 24 నుంచి 26 వరకు వెంకయ్య నాయుడు పర్యటన

మొదటిపేజీ తరువాయి

నెల్లూరు కలెక్టరేట్ : మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు ఈ నెల 24వ తేదీ నుంచి 26 వరకు నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారని కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 24వ తేదీ ఉదయం హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరి, తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి, అక్కడి నుంచి వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌కు చేరుకుంటారు. సాయంత్రం చౌటపాలెంలో శ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే కల్యాణోత్సవంలో పాల్గొంటారు. ఆగస్టు 25వ తేదీ ఉదయం వై.ఆర్. జూనియర్ కళాశాల స్వర్ణోత్సవాల్లో పాల్గొంటారు. ఆగస్టు 26వ తేదీ ఉదయం స్వర్ణభారత్ ట్రస్ట్, వెంకటాచలం నుంచి గూడూరు రైల్వే స్టేషన్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి సంఘమిత్ర సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో తమిళనాడులోని పెరంబూరు రైల్వే స్టేషన్‌కు చేరుకుంటారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు.

## ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి..

మొదటిపేజీ తరువాయి

మహారాష్ట్ర లోని ఛత్రపతి శంభాజీనగర్ జిల్లాలో ఇటీవల ఐ ఫోన్ వివాదమై ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు ఒకరోజు ముందు యువకుడి తల్లి సంగీత తన యూట్యూబ్ ఛానల్‌లో పెట్టిన వీడియో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మానవ సంబంధాలు, ప్రేమ విలువలను వీడియోలో వివరించారు. మన ప్రేమను విలువైనదిగా భావించే వ్యక్తికే మనస్ఫూర్తిగా ఏదైనా చేయాలని సూచించారు. విలువ ఇవ్వని వ్యక్తి కోసం ఎంత చేసినా ప్రయోజనం ఉండదని పేర్కొన్నారు. రెండు వైపులా కాలితేనే చపాతీ రుచిగా ఉంటుందంటూ కుటుంబ బంధాల ప్రాధాన్యాన్ని వివరించారు. తన యూట్యూబ్ ఛానల్‌లో తరచూ మోటివేషనల్ వీడియోలను పంచుకుంటూ ఉంటారు. ప్రస్తుతం ఆమె ఛానల్‌కు 29వేల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. తన కుమారుడితో కలిసి షార్ట్ వీడియోలను చేస్తుంటారు. ఆరేళ్ల కిందట పెద్ద కుమారుడు అనారోగ్యంతో మరణించిన సమయం నుంచి ఆమె తన భర్తకు దూరంగా ఉంటున్నారు. భర్తకు దూరం కావడానికి, కుటుంబంలో తలెత్తిన మనస్పర్థలకు ఆడపడుచుల ప్రవర్తనే కారణమని తీవ్ర ఆరోపణలు చేశారు.

8.7 కోట్ల మంది యువతకు 'పని'లేదు

కునాల్ అనే యువకుడు ఐఫోన్ ఈఎంఐ డబ్బుల కోసం గొడవపడి కొండపై నుంచి దూకగా.. అతన్ని కాపాడే ప్రయత్నంలో తండ్రి మురళీధర్ లోయలో పడిపోయాడు. కళ్లెదుటే భర్త, కుమారుడు మృతి చెందడం తట్టుకోలేక.. సంగీత కూడా అదే కొండపై నుంచి దూకి ప్రాణాలు విడిచిన హృదయవిదారక ఘటన ఇటీవల తీవ్ర కలకలం రేపింది.

## ప్రపంచంలో రక్తపుటేరుల వాసన పసిగట్టే 'డాల్ఫిన్'..!

మొదటిపేజీ తరువాయి

దీంతో ఇక్కడ కార్యకలాపాలు ఊపందుకుంటే ప్రపంచ శాంతికి విఘాతమే అని నమ్ముతారు. తాజాగా చాలా ఏళ్ల తర్వాత ఈ గని వద్ద కార్యకలాపాలు జోరందుకొన్నాయి. అదే ఆస్ట్రేలియా కింగ్ ఐలాండ్‌లోని 'ది డాల్ఫిన్ మైన్' . ఇది ప్రపంచంలోనే అత్యంత పెద్దది, లోతైన టంగ్‌స్టన్ గని అదే.

సాధారణంగా టంగ్‌స్టన్ అత్యంత దృఢంగా ఉండే లోహం. దీంతో సాయుధ కవచాలు, వాటిని ఛేదించే ఆయుధాలను తయారు చేస్తుంటారు. నిరుడు శతాబ్దం నుంచి యుద్ధసమయాల్లో తెరిచి.. శాంతి వేళ మూసివేస్తున్నారు. మొదటిసారి 1917లో ఈ గనిని తెరిచారు. అప్పట్లో తొలి ప్రపంచ యుద్ధం తారాస్థాయికి చేరుకోవడంతో.. టంగ్‌స్టన్ అవసరాల నిమిత్తం దీనిని తెరిచారు. కానీ, మూడేళ్ల తర్వాత ఆ సమరం ముగియడంతో.. ఆ లోహ అవసరాలు గణనీయంగా తగ్గాయి. ఫలితంగా గనిలో కార్యకలాపాలు నిలిచిపోయాయి. మరో సారి రెండో ప్రపంచ యుద్ధాని కంటే ముందే 1938లో టంగ్‌స్టన్ డిమాండ్ పెరిగింది. ఫలితంగా డాల్ఫిన్ గని మళ్లీ తెరుచుకొంది. ఇక కొరియా యుద్ధం, వియత్నాం వార్ వేళ కూడా తెరుచుకొంది. ప్రచ్ఛన్న యుద్ధం వేళ సుదీర్ఘకాలం ఇక్కడ తవ్వకాలు జరిగాయి. 1989లో బెర్లిన్ గోడ కూలిన 12 నెలల్లోనే మళ్లీ మూసుకుపోయింది. దాదాపు 30 ఏళ్లగా పెద్దగా డిమాండ్ లేకపోవడంతో.. ఇక్కడి భారీ గోతులు నీటితో నిండిపోయాయి.

టంగ్‌స్టన్‌కు భారీ డిమాండ్..!

రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉక్రెయిన్‌పై దాడి ప్రకటించడానికి కొన్ని వారాల ముందు హఠాత్తుగా ఇక్కడ కార్యకలాపాలు జోరందుకొన్నాయి. యుద్ధాల కారణంగా పెరిగిన టంగ్‌స్టన్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా పెంచేందుకు శరవేగంగా కార్యకలాపాలు జరుగుతున్నాయి. ఎట్టకేలకు ఈ ఏడాది సెప్టెంబర్‌లో అండర్‌గ్రౌండ్ ఓర్‌ను వెలికి తీసి ఎగుమతి చేయనున్నారు.

మరోవైపు రేర్‌ఎర్త్ మినరల్స్ పోటీ కూడా ఆజ్యంపోసింది. దీంతో భారీ ధర చెల్లించి కూడా ఈ లోహం కొనుగోలు చేసేందుకు పోటీ నెలకొంది. ప్రపంచంలో అత్యధికంగా టంగ్‌స్టన్‌ను చైనా ఉత్పత్తి చేస్తుంది. తైవాన్‌ను ఆక్రమించేందుకు అది సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో సైనిక శక్తిని పెంచుకొంటోంది.

మరోవైపు అమెరికా కూడా కజకిస్థాన్లోని అతిపెద్ద గనిపై 1.6 బిలియన్ డాలర్లు వెచ్చించేందుకు ఒప్పందం చేసుకొంది. అగ్రరాజ్య ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థల్లో టంగ్‌స్టన్‌దే అత్యంత కీలక భూమిక. ఇరాన్‌తో యుద్ధం కారణంగా అమెరికా వద్ద ఆ లోహ నిల్వలు గణనీయంగా పడిపోయాయి. ఇక ఒక డ్రైమెట్రిక్ టన్ యూనిట్ (సుమారు 7.93 కిలోల) టంగ్‌స్టన్ లోహం ధర ప్రస్తుతం 2,800 డాలర్ల వరకు ఉంది. ఇక 2025 సంవత్సరం చివరికి వచ్చే కొద్దీ 350 డాలర్లుగా ఉన్న ధర.. ఈ ఏడాది జూన్ నాటికి ధర కొన్ని రెట్లు పెరిగి 2950 డాలర్లకు చేరింది.

అమెరికాది వలసవాదమే.. ఇరాన్ మండిపాటు

సాయుధ కవచాలను చీల్చుకెళ్లే తూటాలు, క్షిపణి విడిభాగాలు, రాకెట్ నాజిల్స్, రేడియేషన్ షీల్డ్‌లు వంటివి ఈ లోహంతో తయారవుతాయి. దీంతోపాటు హైస్పీడ్ కటింగ్ టూల్స్, సైనిక వాహనాల కవచాల్లో వినియోగిస్తారు.

## అందుకే.. ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్‌ను చంపేశాం: గోల్డీబ్రార్

మొదటిపేజీ తరువాయి

ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిజ్జర్‌ను తామే చంపినట్లు గ్యాంగ్‌స్టర్ గోల్డీ బ్రార్ పేర్కొన్నాడు. ఈ విషయం ఓ ఆడియో లీక్ ద్వారా వెల్లడైంది. యూకేలోని ఖలిస్థానీ ఉగ్రవాది పరమ్‌జిత్ సింగ్ పమ్మా, గోల్డీ బ్రార్ మధ్య జరిగిన సంభాషణలో ఈ విషయం వెలుగుచూసింది. ఈ ఆడియోలో బ్రార్ మాట్లాడుతూ.. తమ టీమ్ నిజ్జర్‌ను ఎందుకు చంపాల్సి వచ్చిందో పేర్కొన్నాడు.

నిజ్జర్ డ్రగ్ నెట్‌వర్క్‌లో పాల్గొన్న వారికి మద్దతు ఇస్తూ.. తన సొంత ప్రయోజనాల కోసం ప్రోత్సహిస్తున్నట్లు బ్రార్ ఆరోపించాడు. నిజ్జర్ అక్రమ ఆయుధాల వ్యాపారంలో ఉన్నాడని, అతడిని చంపడానికి ఇది కూడా ఓ కారణమని చెప్పాడు. ప్రతి ఒక్కరూ తాము చేసిన పనులకు పరిణామాలు ఎదుర్కోవాల్సిందే అని బ్రార్ చివరగా అన్నాడు.

బంగ్లాదేశ్‌లో ఘోరం.. హిందూ టీచర్ ఫ్యామిలీ దారుణ హత్య

మరోవైపు నిజ్జర్ హత్యపై గోల్డీబ్రార్‌పై అమెరికాలో ఇప్పటికే కేసు నమోదైంది. నిజ్జర్‌ను హత్య చేయాలని బ్రార్ నుంచి ఆదేశాలు అందాయని అమెరికా దర్యాప్తు అధికారులు ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. హర్దీప్ సింగ్ నిజ్జర్ 2023లో కెనడాలోని బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంతంలో హత్యకు గురైన గురయ్యాడు. ఈ ఘటన వెనక భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ అప్పట్లో కెనడా ప్రధానిగా ఉన్న ట్రూడో చేసిన ఆరోపణలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. అనంతరం ఈ కేసులో భారత అధికారుల ప్రమేయం ఉన్నట్లుగా ఎలాంటి ఆధారాలు లేవని కెనడా పోలీసులు ప్రకటించారు.

## శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలు

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు ఆదివారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు పవిత్ర ప్రతిష్ఠ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి వారిని పవిత్ర మండపంలోని యాగశాలకు వేంచేపు చేశారు. అక్కడ హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం సంపంగి ప్రాకారంలో వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుంగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం వేద పండితులు పంచసూక్తాలను పఠించారు. ఆ తర్వాత పవిత్ర ప్రతిష్ఠ జరిగింది. మధ్యాహ్నం స్వామి, అమ్మవార్లకు విశేష సమర్పణ చేశారు.

సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, తితిదే ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, తితిదే బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సై గారికి ఆత్మీయ స్వాగతం.




**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల రూరల్ ప్రతినిధి ఆగస్టు 23**

కోనరావుపేట పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గౌరవనీయులైన బి.రామ్మోహన్ ఏ స్ ఐ ని వెంకట్రావుపేట కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది

ఈ సందర్భంగా ఎస్సై పర్యవేక్షణలో కోనరావుపేట మండలంలో శాంతిభద్రతల పరిరక్షణలో ముందుండాలని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించాలని ఆకాంక్షించడం జరిగింది

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాలుక సత్యం మాజీ ఎంపీటీసీ పల్లె రవీందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు జోగ్రిగా వెంకటేశం మంతెన మల్లేశం మంతెన శ్రీనివాస్ తదితరులు పాల్గొని నూతన ఎస్సై గారిని శాలువాతో సన్మానించారు.శ్రీ

# అభయాంజనేయునికి ప్రత్యేక పూజలు..!

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 23**



మండల పరిధిలోని పాలువాయి జంక్షన్ నందు కొలువుదీరిన శ్రీ ప్రసన్న అభయాంజనేయ స్వామి వారి 12వ వార్షిక మహోత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో నిర్వహించిన మహా కుంభాభిషేకం, విశేష హోమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుకు వేదపండితులు, ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యేను పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో స్వామివారి విశేష పూజలు నిర్వహించి, వెలపలు ఉన్న స్వామి వారి భారీ విగ్రహానికి 12 నదులు నుంచి తీసుకొచ్చిన పవిత్ర జలాలతో అభిషేకం నిర్వహించారు. వేదాశీర్వచనలతో ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు చపారపు అబ్బిరెడ్డి, పాలువాయి సోసైటీ అధ్యక్షులు అల్లం బ్రహ్మారెడ్డి, సాగునీటి పంపిణీ సంఘాల కమిటీ చైర్మన్ పోట్ల నరసింహారావు, టీడీపీ నాయకులు హనిమిరెడ్డి, సర్వేశ్వరరెడ్డి, ప్రభురాజు, రామకృష్ణ, లింగా మాధవరావు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# పల్లా కొండలరావు జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన పల్లెప్రపంచం ఫౌండేషన్.



**బోనకల్, ఖమ్మం జిల్లా జనసముద్రం న్యూస్ ప్రతినిధి, ఆదివారం, ఆగస్టు 23 :-**

చొప్పకట్లపాలెం ఉప సర్పంచ్, మండల ఉప సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు పల్లా కొండలరావు 56 వ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటారు. ఆదివారం సాయంత్రం పల్లెప్రపంచం ఫౌండేషన్ కార్యాలయంలో కమలా మొక్కను గ్రామ సర్పంచ్ కాటేపల్లి అశ్విని శేఖర్ నాటగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొబ్బరి మొక్కను పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు, ఉప సర్పంచ్ పల్లా కొండలరావు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాటేపల్లి అశ్విని శేఖర్ మాట్లాడుతూ.. పల్లా కొండలరావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు మాట్లాడుతూ.. తన తండ్రి పల్లా రామకోటయ్య పేరుతో నిరంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సిపిఎం కార్యదర్శి బండి శ్రీనివాసరావు, చలమల హరికిషన్ రావు, వార్డు సభ్యులు కొండేటి అప్పారావు, బోయినపల్లి లక్ష్మి, పల్లెప్రపంచం సభ్యులు మార్కపుడి బ్రహ్మం, కొండేటి గోపి, కొండేటి వశిష్ట, వజ్రాల అనురాధ, వడ్డే రమాదేవి, వడ్డే కావ్య,జస్విక్, మస్తాన్ బీ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన చిన్ననాటి స్నేహితులు.

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, ఆదివారం, ఆగస్టు 23:-**



మండలం లోని ముష్టికుంట్ల గ్రామం లో వారం క్రితం మృతి చెందిన తమ చిన్ననాటి ఆప్త మిత్రుడు కొట్టె దాస్ కుటుంబానికి 199293 ఎస్ఎస్‌సీ బ్యాచ్ స్నేహితులు అండగా నిలిచారు. ఖమ్మం జిల్లాలోని బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామంలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా 199293 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన స్నేహితులు కలిసి రూ.18,300/- (పద్దెనిమిది వేల మూడు వందల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని కొట్టె దాస్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. స్నేహితులు చేసిన ఈ మానవతా కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పిల్లల మర్రి నాగేశ్వరరావు అభినందించారు. చిన్ననాటి స్నేహితులు తమ మిత్రుడి కుటుంబానికి అండగా నిలవడం పట్ల గ్రామ ప్రజలు ఎంతగానో మెచ్చుకున్నారు.

ఈ కార్యక్రమంలో 199293 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన పలువురు స్నేహితులు పాల్గొన్నారు.

# ద్వారకా తిరుమలలో ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరం నేటి నుంచి 27 వరకు నిర్వహణ

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు23 ద్వారకాతిరుమల ప్రతినిధి**




ద్వారకా తిరుమల సమీప తిమ్మాపురంలోని వీఐఆర్ఆర్ డీ ట్రస్ట్ హాస్పిటల్ ఆధ్వర్యంలో భుజం,మోచేతి సమస్యలతో బాధపడేవారికోసంఉచిత ఆర్థోపెడిక్‌వైద్య శిబిరంనిర్వహించనున్నట్లునిర్వాహకులు తెలిపారు.ఆగస్టు 24 నుంచి 27 వరకు 4 రోజుల పాటు ఈ శిబిరం కొనసాగనుంది.భుజం, మోచేతినొప్పి, కీళ్లవాతం, కీళ్లు బిగుసుకోవడం, బలహీనత, పదేపదే కీలు తప్పడం వంటి సమస్యలు ఉన్నవారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.ఆగస్టు 24: స్క్రీనింగ్ పరీక్షలు, వైద్య మూల్యాంకనం ఆగస్టు 25-27:ఎంపికైన వారికి ఉచితంగా ఆపరేషన్లు భారతదేశం, అమెరికా నుంచి నిపుణులైన ఆర్థోపెడిక్ సర్జన్లు ఈ శిబిరంలో సేవలందించనున్నారు.

వీఐఆర్ఆర్ డీ ట్రస్ట్ హాస్పిటల్, భీమడోలు-ద్వారకా తిరుమల రోడ్, తిమ్మాపురం వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :83744 45108, 79016 95176

# సరుకు రవాణాకు స్మార్ట్ అడుగు.. ఈజెడ్ మూవ్ యాప్ ప్రారంభం.. డ్రైవర్లకు బీమా, మెరుగైన ఆదాయ అవకాశాలు..

**మల్కాజిగిరి 23 ఆగస్టు (జనసముద్రం న్యూస్):**







సరుకు రవాణా రంగంలో కొత్త మార్పులకు నాంది పలుకుతూ ఈజెడ్ మూవ్ సంస్థ నూతన రవాణా యాప్ సేవలను ప్రారంభించింది. మల్కాజిగిరి జ్యోతినగర్ కమ్యూనిటీ హాల్లో జరిగిన కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి యాప్‌ను లాంఛనంగా ప్రారంభించారు.

కస్టమర్లకు వేగవంతమైన, సులభమైన సరుకు రవాణా సేవలు అందించడంతో పాటు డ్రైవర్ల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడమే తమ లక్ష్యమని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రస్తుతం డ్రైవర్ల రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయని, సెప్టెంబర్ 1 నుంచి కస్టమర్లకు పూర్తి స్థాయి సేవలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు.

సాంప్రదాయ కమీషన్ విధానానికిప్రత్యామ్నాయంగా తక్కువ రీఛార్జ్ ప్లాన్‌లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. డ్రైవర్లకు రూ.5 లక్షల ప్రమాద బీమా, రూ.2 లక్షల మెడికల్ ఇన్సూరెన్స్ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రాత్రి వేళల్లో వర్తించే సర్‌చార్జ్ మొత్తాన్ని ఎలాంటి కోతలు లేకుండా డ్రైవర్‌కే అందించే విధానం అమలు చేస్తున్నట్లు చెప్పారు.అవుట్‌స్టేషన్, రాత్రి ప్రయాణాల కోసం డ్రైవర్లే స్వయంగా బిడ్డింగ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ బిడ్డింగ్‌పై సంస్థ ఎలాంటి రుసుము వసూలు చేయదన్నారు. కస్టమర్ లొకేషన్‌కు 4 నుంచి 10 కిలోమీటర్ల మేర వెళ్లిన తర్వాత రైడ్ రద్దయితే, డ్రైవర్‌కు అయ్యే డీజిల్ ఖర్చును సంస్థ భరిస్తుందని వివరించారు.

ఈజెడ్ మూవ్ సేవలు పూర్తిగా సరుకు రవాణాకు మాత్రమే పరిమితమని నిర్వాహకులు స్పష్టం చేశారు. టూ-వీలర్స్, 3-వీలర్ గూడ్స్ ఆటోలు, 8, 9, 10 అడుగుల గూడ్స్ వాహనాలు యాప్ ద్వారా అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్యాసింజర్ వాహనాలకు అనుమతి లేదన్నారు. టోల్ ఫీజులు, ఇతర వర్తించే పన్నులను నిబంధనల ప్రకారం కస్టమర్లే చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

తొలి దశలో హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో సేవలు ప్రారంభిస్తున్నామని, త్వరలో దేశవ్యాప్తంగా విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని యాజమాన్యం తెలిపింది. ఆసక్తి ఉన్న డ్రైవర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

కార్యక్రమంలో సబిత, విజయ్ కుమార్, మహేష్ కుమార్, ప్రవీణ్, మహేందర్తో పాటు పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# భాస్కర రావు కు వెలువలా శుభాకాంక్షలు..అభినందనలు..!

**- భాస్కర్ కు రాష్ట్రస్థాయి కమిటీలో స్థానం...జనసేనాని పవన్ కళ్యాణ్ సంచలన నిర్ణయం...!!**

**- భాస్కర్ నియామకం పట్ల అభిమానులు, నాయకుల హర్షాతిరేకాలు...!**

**- కూటమి, పార్టీలకు అతీతంగా భాస్కర్ కు మద్దతు..!!**

**ఆగస్టు 23 జన సముద్రం న్యూస్**





జనసేన పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల పర్యవేక్షణ కొరకు ఏర్పాటుచేసిన కమిటీ లో స్థానం పొందిన రైల్వేకోడూరు జనసేన పార్టీ నాయకులు శ్రీ యనమల భాస్కర రావు గారిని వారి స్వగృహంలో రైల్వేకోడూరు కు చెందిన పలువురు జనసేన పార్టీ నాయకులు ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల పర్యవేక్షణ కొరకు ఏర్పాటుచేసిన 14 మంది కమిటీలో తనను నియమించడం తనకు గర్వకారణం గా పేర్కొంటూ అధ్యక్షులు వారు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అన్నారు. అధ్యక్షులవారు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు. భాస్కర్ రావు మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ నిర్దేశించిన ప్రకారం ఈ కమిటీ పని చేస్తుందని,.. కచ్చితంగా జనసేన పార్టీ విధేయులను, పార్టీ కోసం దీర్ఘకాలం పనిచేసి ఫలితా లను ఆశించక జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారిని గుర్తించి ఎన్నికలలో నిలబడేందుకు ప్రోత్సహించడం, వారి గెలుపు కొరకు ప్రణాళికబద్ధంగా పనిచేయడం తద్వారా పార్టీకి, అధ్యక్షుల వారికి గౌరవం కలిగేలా విజయాలను సాధించి పెట్టడం ,..ఈ కమిటీ ఏర్పాటు ముఖ్య ఉద్దేశంగా తెలిపారు. భాస్కరరావుకు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉత్తరాది శివకుమార్, మర్రి రెడ్డి ప్రసాద్, అన్నిసెట్టిమని ,పగడాల శివప్రసాద్, నగిరిపాటి మహేష్ ,కొండేటి వెంకటరాయలు మొదలగు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన షేక్ మహమ్మద్ కుటుంబానికి టిడిపి 5 లక్షల ఆర్థిక సహాయం.

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,ఆగస్టు23:**



ఒంటిమిట్ట టౌన్, దిగువ వీధికి సంబంధించిన టీడీపి కార్యకర్త షేక్ మహమ్మద్ రఫీ 40 రోజుల కిందట ఆక్సిడెంట్ లో చనిపోవడం జరిగింది.అతనికి పార్టీ తరఫున 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వడం జరిగింది.దీనిని ఆదివారం స్వయంగా రాజంపేట టీడీపి ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు వారి ఇంటికి వెళ్లి వాళ్ళ భార్య ఆసియా చేతుల కి ఇచ్చి ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహ రెడ్డి, జడ్పీటీసీ ముద్దు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు, ఈశ్వరయ్య, ఎస్ వి రమణ,పత్తి సుబ్బారాయుడు, డాక్టర్ జిలాని, ఖాదర్ బాషా, సలాబాద్ బుజ్జి, ప్రతాప్ రెడ్డి, బాలకృష్ణ,గజ్జల శ్రీనివాస రెడ్డి,గిరీష్,తదితర టీడీపి నాయకులు పాల్గొన్నారు.

# నచ్చన్ ఎల్లాపూర్ కు ఎక్స్ప్రెస్ బస్ స్టాప్ ఎమ్మెల్యే వే డుమ బొజ్జు పటేల్ చురువతో సహకారమైన ప్రజల శీరకాల డిమాండ్ .

**జనసముద్రం న్యూస్,ఆగస్టు23:**




నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంలో ఎక్స్ప్రెస్ బస్ స్టాప్ ఏర్పాటు చేయడంతో గ్రామ ప్రజల్లో హరిశాతి రేఖం నెలకొంది ఈ సందర్భంగా కడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొడ్డు గంగన్న ఖానాపూర్ ఎమ్మెల్యే శ్రీ వె డుమ బొజ్జు పటేల్ గారి నిర్మల్ జిల్లా డిఎం శ్రీ పాశీ డారి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు

ఆయన మాట్లాడుతూ నచ్చన్ ఎల్లాపూర్ లో ఎక్స్ప్రెస్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు గురుకుల పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సామాజికవేతలు ఎన్నో సంవత్సరాలుగా కోరుతున్నారని తెలిపారు ఈ విషయాన్ని ఎమ్మెల్యే వేడుమ బొజ్జు పటేల్ గారికి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన సానుకూలంగా స్పందించి సంబంధిత ఉన్నంత అధికారులతో మాట్లాడి నచ్చన ఎల్లాపూర్ లో ఎక్స్ప్రెస్ బస్ స్టాప్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు

ఈ బస్ స్టాప్ ద్వారా నచ్చన్ ఎల్లాపూర్ మాసాయిపేట్ లింగాపూర్ సారంగాపూర్ ఎలా గడప డిల్లర్ నగర్ గ్రామ ప్రజలతో పాటు నచ్చన్ ఏ ల్లాపూర్ గురుకుల పాఠశాల చదువుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉద్యోగులు రైతులు మరియు ప్రతిరోజు ప్రయాణించే ప్రయాణికులకు ఎంతో సౌకర్యం కలుగుతుందని తెలిపారు

గత ప్రభుత్వ హయాంలో పల్మార్లు వినతి పత్రాలు ఇచ్చిన ప్రజల డిమాండ్ నెరవేరలేదని కానీ కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ప్రజల అవసరాన్ని గుర్తించి వెంటనే స్పందించి ఈ సౌకర్యాన్ని కల్పించడం ప్రజాపాలనకు నిదర్శనమని బొడ్డు గంగన్న అన్నారు

నచ్చన ఎల్లాపూర్ ప్రాంత ప్రజల తరపున గురుకుల పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు తరపున ఈ బస్ స్టాప్ ఏర్పాటుకు కృషిచేసిన ఎమ్మెల్యే వేడుమ బొజ్జు పటేల్ గారి కి జిల్లా డి ఎం పందరి గారికి సంబంధిత ఆర్టీసీ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు ఉదయ్ నాయకులు పోషన్న లచ్చన్న గంగాధర్ మధు ప్రశాంత్ రాజేందర్ రాజేష్ ఏ ఎఫ్ ఏ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు

## ఉషోదయ హాస్పిటల్ ను ప్రారంభించిన భీమవరం ఎమ్మెల్యే అంజిబాబు.

**భీమవరం ఆగస్టు 23 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**


విద్య, వైద్య రంగంలో భీమవరం ఎంతో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, కార్పొరేట్ స్థాయిలో వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం అభినందనీయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం జెపి రోడ్డులో ఉషోదయ హాస్పిటల్ ను ఆదివారం ఎమ్మెల్యే అంజిబాబు, ఏపిఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ కోయ్యే మోషేన్ రాజు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు లు ప్రారంభించారు. అత్యాధునిక సదుపాయాలతో మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించాలని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు, పట్టణ ప్రముఖులు, కూటమి



నాయకులు కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## తెలుగువారి తెగువకు నిలువెత్తు నిదర్శనం 'ఆంధ్రకేసరి'





**- ప్రకాశంచౌక్ లో ప్రకాశం పంతులు విగ్రహం నిర్మాణం మహా అద్భుతం**
**- ఎమ్మెల్యే అంజిబాబు**

**భీమవరం ఆగస్టు 23 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

తెలుగువారి తెగువకు నిలువెత్తు నిదర్శనం 'ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. టంగుటూరి విగ్రహ నిర్మాణ కమిటీ, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఆదివారం భీమవరం ప్రకాశం చౌక్ లోని టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం వద్ద టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు స్వాతంత్ర సమరయోధుడిగా, ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ప్రజల మనసులో ఆ మహనీయులు చిరస్మరణీయంగా నిలిచారని, ఆయన త్యాగం, సాహసం భావితరాలకు ఆదర్శమన్నారు. భీమవరం ప్రకాశం చౌక్ సెంటర్ లో టంగుటూరి ప్రకాశంపంతులువిగ్రహాన్నినెలకొల్పడంమహాఅద్భుతమని అన్నారు.కార్యక్రమనిర్వాహకులు చెరుకువాడరంగసాయి, కంతేటివెంకటరాజు మాట్లాడుతూ భీమవరం ప్రకాశం చౌక్ లో ఎంతో మంది దాతలు సహకారంతో ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠ చేశామని అన్నారు. అనంతరం విగ్రహ శిల్పి ను సత్కరించారు. కార్యక్రమంలో విగ్రహ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు ఈ నెల 24 నుంచి 26 వరకు జిల్లాలో పర్యటన: జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు, ఆగస్టు 23 : జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు ఈ నెల 24వ తేదీ నుంచి 26వ తేదీ వరకు నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆగస్టు 24వ తేదీ (సోమవారం) ఉదయం 6.10 గంటలకు హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరి, ఉదయం 7.20 గంటలకు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం ఉదయం 7.30 గంటలకు తిరుపతి విమానాశ్రయం నుంచి బయలుదేరి, ఉదయం 9.00 గంటలకు వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌కు చేరుకుంటారు. సాయంత్రం 6.00 గంటలకు చౌటపాలెంలో శ్రీకోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే కల్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం స్వర్ణభారత్ ట్రస్ట్, వెంకటాచలంలో రాత్రి బస చేస్తారు.


ఆగస్టు 25వ తేదీ (మంగళవారం) ఉదయం 6.45 గంటలకు స్వర్ణభారత్ ట్రస్ట్, వెంకటాచలం నుంచి బయలుదేరి, ఉదయం 8.45గంటలకు వింజమూరులోని వైశ్య బజార్‌లో శ్రీ రాజా సత్యనారాయణ గారి నివాసానికి చేరుకుంటారు. అక్కడి నుంచి ఉదయం 9.45 గంటలకు బయలుదేరి, ఉదయం 9.50 గంటలకు వై.ఆర్. జూనియర్ కళాశాలకు చేరుకుంటారు. ఉదయం 10.00 గంటలకు నిర్వహించే వై.ఆర్. జూనియర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. అనంతరం ఉదయం 11.30 గంటలకు వింజమూరు నుంచి బయలుదేరి, మధ్యాహ్నం 1.30 గంటలకు స్వర్ణభారత్ ట్రస్ట్, వెంకటాచలానికి చేరుకుంటారు. అక్కడే రాత్రి బస చేస్తారు.

ఆగస్టు 26వ తేదీ (బుధవారం) ఉదయం 6.45 గంటలకు స్వర్ణభారత్ ట్రస్ట్, వెంకటాచలం నుంచి బయలుదేరి, ఉదయం 7.15 గంటలకు గూడూరు రైల్వే స్టేషన్‌కు చేరుకుంటారు. ఉదయం 7.25 గంటలకు గూడూరు రైల్వే స్టేషన్ నుంచి సంఘమిత్ర సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ లో బయలుదేరి, ఉదయం 9.40 గంటలకు తమిళనాడులోని పెరంబూరు రైల్వే స్టేషన్‌కు చేరుకుంటారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు.

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఆగస్టు 23;**

ఆదివారం మాచర్ల టౌన్ లోని 22వ వార్డ్ లో ఉన్న వేంకటేశ్వర స్వామి దేవాలయంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మరియు వారి సతీమణి శోభరాణి పెళ్లిరోజు సందర్బంగా నిండు నూరేళ్లు సంతోషాలతో వుండాలని, ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కొమెర అనంతరాములు, మాచర్ల పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీను, మంజుల వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి ఏడుకొండలు, దేరంగుల చెన్నకేశవులు, కంభంపాటి బాబు, మంజుల వెంకయ్య, ఉపుతోళ్ళ వెంకటేశ్వర్లు (కొట్టు), కొమెర శ్రీను, వేముల బాల స్వామి .కొమెర సాంబ, చల్లా వెంకటేశ్వర్లు, ఉపుతోళ్ళ ఏడుకొండలు, మంజుల శ్రీను, బత్తుల కుమార్, దేరంగుల పెద్ద



దాసరయ్య, మంజుల లక్ష్మణ్ మరియు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, శోభారాణి దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన శివారెడ్డి.



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, ఆగస్టు 23;**

మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, శోభారాణి దంపతుల పెళ్లి రోజు సందర్భంగా అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి వారికి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన వారి జీవితం నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

## 10వ వార్డు లో జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యక్రమం.

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగస్టు 23;**

మాచర్ల పట్టణంలోని పదో వార్డు నందు మాచర్ల శాసనసభ్యులు, మాచర్ల నియోజకవర్గం అభివృద్ధి ప్రధాత జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మరియు మాచర్లనియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య ఆధ్వర్యంలో రెండేళ్ల పాలన కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించే"ఇంటింటికితెలుగుదేశం"కార్యక్రమంనిర్వహించడంజరిగింది. ఈకార్యక్రమంలో వార్డులోని ప్రజలకు కూటమి ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు వేముల మంగమ్మ చల్లా నాగమణి, మల్లెల శివ, బత్తుల చెన్నకేశవులు,





మంజుల చెన్నయ్య, మాచర్ల నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి చల్లా రాజారత్నం, సుధాకర్, యూనిట్ ఇంచార్జ్ కేతావత్ శంకర్





నాయక్మరియువార్డులోనితెలుగుదేశంపార్టీకార్యకర్తలు,అభిమానులుపాల్గొనడం జరిగింది.

## పూర్వ విద్యార్థుల ఉన్నత స్థానే విద్యాసంస్థకు నిజమైన గౌరవం.

**- జనసేన మండల అధ్యక్షుడు చిట్టం మురళి.**
**- కొత్తవలస గిరిజన ఆశ్రమ పాఠశాల పూర్వ విద్యార్థుల అభినందన**
**- గురువుల బోధన, క్రమశిక్షణే మమ్మల్ని ఉన్నతంగా నిలబెట్టింది.**
**- చిన్ననాటి మిత్రులు ఉన్నత పదవుల్లో ఉండటం గర్వకారణం.**

**అనంతగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 23:**

ఒకే పాఠశాలలో, ఒకే తరగతి గదిలో కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రులు నేడు సమాజంలో వేర్వేరు ఉన్నత రంగాల్లో స్థిరపడి సేవ చేస్తుండటం ఎంతో ఆనందాన్ని, గర్వాన్ని కలిగిస్తుందని జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి వ్యాఖ్యానించారు.

అనంతగిరి మండలం కొత్తవలస ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో చదువుకున్న నాటి జ్ఞాపకాలను, పూర్వ విద్యార్థుల ప్రగతిని స్మరించుకుంటూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

**అనుబంధాలు... తీపి జ్ఞాపకాలు:**

ఈ సందర్భంగా చిట్టం మురళి మాట్లాడుతూ, "కొత్తవలస ఆశ్రమ పాఠశాల మాకు కేవలం చదువు నేర్పిన విద్యాలయం మాత్రమే కాదు, మా జీవితాలకు బలమైన పునాది వేసిన దేవాలయం. ఒకే బెంచిపై కూర్చుని చదువుకోవడం, సరదాగా గడపడం, ఒకరికొకరు తోడుగా నిలవడం వంటి జ్ఞాపకాలుఇప్పటికీనాకళ్లముందే మెదులుతున్నాయి.









ఎంత ఎదిగినా చిన్ననాటి స్నేహాలు, ఆ మధుర అనుభూతులు జీవితాంతం చెరిగిపోవు" అని భావోద్వేగానికి లోనయ్యారు.

**గురువుల రుణం తీర్చుకోలేనిది:** తమకు విద్యాబుద్ధులు నేర్పిన సూర్యరావు, సొమర, మత్స్యలింగం, కోటేశ్వరరావు తదితర ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా స్మరించుకున్నారు. "మాలో అక్షర జ్ఞానంతో పాటు క్రమశిక్షణ, సామాజిక స్పృహ, మానవీయ విలువలను నూరిపోసిన మా గురువులందరికీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం. వారు చూపిన సన్మార్గమే నేడు మమ్మల్ని సమాజంలో మంచి స్థితిలో నిలబెట్టింది" అని తెలిపారు.

**వివిధ రంగాల్లో మెరిసిన కొత్తవలస కిరణాలు:** పాఠశాలలో ఒకే తరగతి గదిలో చదువుకున్న అనేకమంది మిత్రులు నేడు సమాజానికి విభిన్న రంగాల్లో దిశానిర్దేశం చేస్తుండటం విశేషమని ఆయన పేర్కొన్నారు.

**విద్యా రంగం:** గంగరాజు (డి.ఎడ్, బీఎస్సీ బీఎడ్) లెక్చరర్‌గా విద్యార్థులను తీర్చిదిద్దుతుండగా, హరీష్ పీహెచ్‌డీ పూర్తి చేసి ప్రొఫెసర్‌గా ఉన్నత విద్యాబోధన అందిస్తున్నారు.

**న్యాయ రంగం:** తన చిన్ననాటి ప్రాణస్నేహితుడు, క్లాస్మేట్ ఎల్.బి. ప్రేమ్ కుమార్ న్యాయ విద్య పూర్తి చేసి అడ్వకేట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తుండటం తనకు ప్రత్యేకంగా ఎంతో గర్వకారణమని చిట్టం మురళి అన్నారు.

**వైద్య & సమాచార రంగం:** గణేష్ ఫార్మసిస్ట్‌గా వైద్య సేవల్లో, సుధాకర్ 'ఆంధ్రజ్యోతి' విలేకరిగా ప్రజల గొంతుకగా నిలుస్తున్నారు.

**సామాజిక, ఆధ్యాత్మిక రంగాలు:** వి.రాజు (ఎం.ఏ పొలిటిక్స్) సాంఘిక సంక్షేమ మిషనరీ సేవల్లో పాల్గొంటుండగా, మరికొందరు పాస్టర్లుగా సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతున్నారు.

**మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్ష:** గిరిజన ఆశ్రమ పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థులు స్వశక్తితో, క్రమశిక్షణతో ఉన్నత విద్యనభ్యసించి ఈ స్థాయిలో నిలవడం ప్రస్తుత తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. "మా మిత్రులందరూ భవిష్యత్తులోమరిన్నిఉన్నతశిఖరాలనుఅధిరోహించి, సమాజశ్రేయస్సుకు,గిరిజనప్రాంతాలఅభివృద్ధికితమవంతుసేవలుఅందించాలనిమనస్ఫూర్తిగాకోరుకుంటున్నాను"అనిచిట్టం మురళి ఆకాంక్షించారు.

## టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు చిరస్మరణీయం: జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్

**నెల్లూరు, ఆగస్టు 23: జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఆదివారం నెల్లూరు కలెక్టరేట్లోని ఎస్.ఆర్. శంకరన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, కలెక్టరేట్ సిబ్బంది టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ.. టంగుటూరి ప్రకాశం పంతులు దేశ స్వాతంత్ర్యోద్యమంలో కీలక పాత్ర పోషించారని, ప్రజల హక్కుల కోసం నిర్భయంగా పోరాడిన మహోన్నత నాయకుడని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలకులకు ఎదురొడ్డి నిలిచిన ఆయన ధైర్యసాహసాలు, త్యాగం



నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు.

1921లో మహాత్మా గాంధీ పిలుపు మేరకు తన న్యాయవాద వృత్తిని త్యజించి జాతీయోద్యమంలోకి ప్రవేశించిన ప్రకాశం పంతులు, ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో బ్రిటిష్ పోలీసుల తుపాకులకు ఎదురు నిలిచి ధైర్యాన్ని ప్రదర్శించినందుకు ఆయనకు 'ఆంధ్రకేసరి' బిరుదు లభించిందని పేర్కొన్నారు.

1928లో సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలో రౌడీలు, పోలీసుల కాల్పులకు భయపడకుండా ఎదురు నిలిచి నిలిచిన ఆయన ధైర్యం చరిత్రలో చిరస్థాయిగానిలిచిపోయిందన్నారు. ప్రజాసేవ, దేశభక్తి, నిస్వార్థ నాయకత్వానికి టంగుటూరి ప్రకాశం పంతులు ఆదర్శంగా నిలిచారని తెలిపారు.

ప్రజల సంక్షేమం, దేశాభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, ఆయన ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి సుబ్బారాయుడు నరసాపురం నియోజకవర్గం లో పట్టున్న నాయకుడు.

**- మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు కి కార్యకర్తల్లో ప్రజల్లో తగ్గని ఆదరణ**
**- సుబ్బారాయుడు పుట్టినరోజు సందర్భంగా నియోజవర్గంలో పలు సేవా కార్యక్రమాలు అన్నదానం**

**నరసాపురం ఆగష్టు 23 జానసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

పశ్చిమ గోదావరి జిల్లా రాజకీయాల్లో సుదీర్ఘకాలంగా తనదైన ముద్ర వేసుకున్న సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు. నరసాపురం రాజకీయాల్లో కీలక నేతగా ఎదిగి, ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా వివిధ పదవుల్లో ప్రజలకు సేవలందించారు. ఆయన జన్మదినం సందర్భంగా అభిమానులు, అనుచరులు, రాజకీయ ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

నరసాపురం నియోజకవర్గం నుంచి 1989 నుంచి వరుసగా నాలుగుసార్లు తెలుగుదేశం పార్టీ తరఫున ఎమ్మెల్యేగా విజయం సాధించిన సుబ్బారాయుడు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా రాజకీయాల్లో కీలక నేతగా గుర్తింపు పొందారు. అనంతరం అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో విద్యుత్ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఒకసారి పార్లమెంట్ సభ్యుడిగానూ




పనిచేశారు. రాజకీయ జీవితంలో ఎన్నో మలుపులు ఎదుర్కొన్న సుబ్బారాయుడు 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరి నరసాపురం నుంచి పోటీ చేశారు. అనంతరం వివిధ రాజకీయ పరిణామాల నేపథ్యంలో పలు పార్టీల్లో కొనసాగారు. 2022లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురైన ఆయన, 2024లో జనసేన పార్టీలో చేరారు. పదవులు మారినా నరసాపురం ప్రాంతంతో తన అనుబంధాన్ని కొనసాగిస్తూ వచ్చినసుబ్బారాయుడికి స్థానికంగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది. ప్రజా సమస్యలపై స్పందించడం, తన రాజకీయ అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించడం ఆయన రాజకీయ ప్రస్థానంలో కనిపించే ముఖ్య




లక్షణాలుగా అనుచరులు చెబుతుంటారు. సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో విజయాలు, సవాళ్లు, రాజకీయ ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ముందుకు సాగిన సుబ్బారాయుడు తన అనుభవంతో నరసాపురం రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.

జన్మదినం సందర్భంగా కొత్తపల్లి సుబ్బారాయుడికి హృదయపూర్వక శుభాకాంక్షలు.

ఆయనఆయురారోగ్యాలతో,సంతోషంగామరిన్నిసంవత్సరాలుప్రజాసేవలోకొనసాగాలనిఅభిమానులు,అనుచరులుఆకాంక్షిస్తున్నారు.

# మతమార్పిడి ముఠాలపై కఠిన చర్యలు
## బిజెపి రాష్ట్ర నాయకురాలు కందికట్ల రాజేశ్వరి డిమాండ్



**నెల్లూరు, ఆగస్టు 23, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
రాష్ట్రంలో మతమార్పిడి ముఠాలను ఏరివేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు కందికట్ల రాజేశ్వరి డిమాండ్ చేశారు. ఆమె నెల్లూరులో విలేకరులతో మాట్లాడారు. ఇటీవల కాకినాడలో పంచాయతీరాజ్ ఇంజనీర్ నూకరాజు కుటుంబంతో సహా గోదావరిలో దూకి ప్రాణాలు వదిలారని, ఈ వ్యవహారంలో నిందితుడు సాదిక్ ను తక్షణమే అరెస్టు చేయాలని కోరారు. ఈ మేరకు రాష్ట్ర హోంమంత్రికి లేఖ కూడా రాసినట్లు తెలిపారు. మతమార్పిడి ముఠాల వెనక ఎవరు ఉన్నారనే విషయం కూడా తేల్చాలని ఆమె కోరారు.

# ఉషోదయ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ .








**భీమవరం ఆగస్టు 23 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
భీమవరం జువ్వలపాలెం రోడ్డులోని ఉషోదయ హాస్పిటల్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన భవన ప్రారంభోత్సవానికి విచ్చేసిన పుదుచ్చేరి ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావుకి బొమ్మిడి నాయకర్ గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గనులు శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పుదుచ్చేరి ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు తో కలిసి ఉషోదయ హాస్పిటల్స్ నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన భవనంతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావాలని, ఉషోదయ హాస్పిటల్స్ మరింత అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆకాంక్షించారు.

# వైభవోపేతంగా శ్రీ వేంకటేశ్వరునికి ఊంజల్ సేవ..



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.23.**
భూ సమేత శ్రీ వేంకటేశ్వరాలయంలో స్వామివార్ల ఉత్సవ మూర్తులకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ ఊంజల్ సేవను వైభవోపేతంగా చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూజల్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తదితరులు ఉన్నారు.

# వాడవాడలా మావుళ్ళమ్మ జాతరలు నిర్వహించడం శుభ పరిణామం





- భీమవరంలోని 14,25,26 వార్డులో సుంకర పద్దయ్య, చిన్ని వారి తోట, సెంట్ ఆన్స్ రోడ్డులో జాతర
- మహోత్సవాలను ప్రారంభించిన
- ఎమ్మెల్యే అంజిబాబు

**భీమవరం ఆగస్టు 23 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను ప్రతి వారం నిర్వహించడం శుభ పరిణామమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. ఆదివారం భీమవరం పట్టణంలోని 14,25,26వ వార్డులోని సుంకర పద్దయ్య వీధిలోని ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద జాతర కమిటీ, 14వ వార్డులోని టిడిపి పట్టణ అధ్యక్షులు మద్దుల రాము అధ్వర్యంలో నిర్వహించిన శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని, 26వ వార్డు సెయింట్ ఆన్స్ రోడ్డులోని జాతర కమిటి అధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి జాతర మహోత్సవాన్ని ఎమ్మెల్యే అంజిబాబు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఇటువంటి జాతర మహోత్సవాలు పట్టణ, గ్రామ శాంతిని కోరుకుంటాయని, అమ్మవారి కరుణ కటాక్షలు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. అనంతరం శక్తి వేషాలతో గరగల నృత్యాలతో, కాంతార వేషధారణలు, బుట్ట బొమ్మలు, శివ పార్వతులు, అఘోరాలు వంటి వేషధారణ ప్రదర్శనలతో వాడవాడలా అమ్మవారి జాతర మహోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల జాతర కమిటీ సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

# తుది పోలింగ్ స్టేషన్ల జాబితా ప్రదర్శన...



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.23.**
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన తుది పోలింగ్ స్టేషన్స్ ప్రచురణ కార్యక్రమం నిర్వహించారు. ఆ జాబితాలను ఆదివారం మండల డిప్యూటీ ఎంపీడీఓ జీవీఎస్ అంజనాదేవి నోటీసు బోర్డులో ప్రదర్శించారు. పోలింగ్ స్టేషన్స్ తుది జాబితాను ప్రజల పరిశీలనార్థం ప్రచురించినట్లు ఆమె తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలలో పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన వివరాలను ప్రచురించటం జరిగిందన్నారు. మండల ప్రజలు పరిశీలించుకోవచ్చని డిప్యూటీ ఎంపీడీఓ తెలిపారు. ఆగస్టు 26 లోపు ఆబ్జెక్షన్స్ ఉంటే తెలుపవచ్చునన్నారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు , సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి నారాయణ సేవలు నెల్లూరు ప్రజలకు వరం.

- తాళ్లపాక అనురాధ
- ఇంటి ముంగిటకే కార్పొరేట్ వైద్యం..
- నెల్లూరులో దిగ్విజయంగా నారాయణ ఆన్ వీల్స్
- బడి పిల్లల ఆరోగ్యానికి కొండంత అండ..
- RSR పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం



**నెల్లూరు, ఆగస్టు 23, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
నెల్లూరు ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా మంత్రి నారాయణ సొంత నిధులతో నిర్వహిస్తున్న నారాయణ ఆన్ వీల్స్ వైద్య సేవా యజ్ఞం దిగ్విజయంగా కొనసాగుతోంది. సామాన్యుల ఇంటి ముంగిటకే కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని చేరువ చేయడమే కాకుండా, పూట పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తూ వారి భవిష్యత్తుకు కొండంత అండగా నిలుస్తున్నారు. మంత్రి నారాయణ ఆధ్వర్యంలో సుమారు 3 కోట్ల వ్యయంతో అందుబాటులోకి వచ్చిన నారాయణ ఆన్ వీల్స్ మొబైల్ క్లినిక్ ద్వారా నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు నిరంతరాయంగా అందుతున్నాయి. వారంలో 2 రోజులు సిటీ, 2 రోజులు రూరల్ ప్రాంతాల్లోఉచితవైద్యశిబిరాలునిర్వహిస్తుండగా,నారాయణ నేత్ర జ్యోతి ద్వారా ఇప్పటివరకు 11,800 మందికి కంటి పరీక్షలు చేసి, 6,900మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. చూపు కోల్పోయే ప్రమాదంలో ఉన్న 175 మందికి నారాయణ ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించి తిరిగి దృష్టిని ప్రసాదించడమే కాకుండా, నారాయణ దంత సురక్ష ద్వారా 7800 మందికి ఉచితంగా దంత వైద్య సేవలు అందించారు. ఈ సేవా యజ్ఞంలో భాగంగా 8వ డివిజన్, స్టోన్ హౌస్ పేట ఆర్ ఎస్ ఆర్ మున్సిపల్ హైస్కూల్‌లో విద్యార్థులకు ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ ఆకస్మికంగా పరిశీలించి విద్యార్థుల చదువు, కంటి మరియు దంత ఆరోగ్య సమస్యల గురించి ఆత్మీయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మంత్రి నారాయణ గారు ఒక ఎమ్మెల్యేగా అభివృద్ధి సంక్షేమంతో పాటు ప్రజలు, పిల్లల ఆరోగ్య రక్షణను బాధ్యతగా తీసుకుని కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నారని కొనియాడారు. విద్యార్థులకు ఎలాంటి కంటి లేదా దంత ఆరోగ్య సమస్యలు ఉన్నా మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఉచితంగా శస్త్రచికిత్సలు, వైద్య సదుపాయాలు కల్పిస్తామని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ సతీష్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ శేఖర్, బివిల్సి మల్లికార్జునరావు, సెక్రటరీలు అమర్ ,అజయ్ స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి పోటెత్తిన భక్తకోటి...







**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.23.**
మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు ఆదివారం వేలాది మంది భక్తులు బారులు తీరి పోటెత్తారు. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. తొలుత స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. ఎండల్లో భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా వేడిమి నుంచి కాపాడేందుకు క్యూలైనుల్లో అడుగడుగునా తాగునీరు వంటివి ఏర్పాటు చేశారు.

# దోమల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి
## దేవత్ పల్లి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ జక్కుల సత్యనారాయణ



**జన సముద్రం న్యూస్ నాంపల్లి నల్లగొండ ఆగస్టు 23**
దేవతపల్లి గ్రామంలో దోమల సమస్యను అరికట్టేందుకు ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ జక్కుల సత్యనారాయణ అన్నారు.వర్షాల నేపథ్యంలో గ్రామంలోని పలు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటం మురుగు కాలువల్లో పారిశుధ్య సమస్యలు ఏర్పడటం వల్ల దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉందని తెలిపారు.దోమల వల్ల డెంగ్యూ మలేరియా చికున్‌గున్యా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రతి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు కొబ్బరి చిప్పలు పాత టైర్లు ఖాళీ డబ్బాలు ఇతర వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.గ్రామంలోనిమురుగుకాలువలనుఎప్పటికప్పుడు శుభ్రం చేయడం నిల్వ నీటిని తొలగించడం అవసరమైన ప్రాంతాల్లో దోమల నివారణ మందులు పిచికారీ చేయడం ఫాగింగ్ నిర్వహించడం వంటి చర్యలకు ప్రాధాన్యత ఇస్తామని సత్యనారాయణ తెలిపారు ప్రజలు కూడా తమ పరిసరాల్లోపారిశుధ్యాన్నిపాటిస్తూగ్రామపంచాయతీచేపట్టేకార్యక్రమాలకుసహకరించాలనికోరారు.జ్వరం తలనొప్పి ఒళ్లు నొప్పులు నీరసం వంటి అనారోగ్య లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా దోమల నివారణకు అవసరమైన అన్ని చర్యలు చేపడతామని దేవత్ పల్లి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ జక్కుల సత్యనారాయణ స్పష్టం చేశారు.

# టీడీపీ శ్రేణుల మధ్య ఉత్సాహ భరితంగా సాగిన ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమం





**జనసముద్రంన్యూస్,మాచర్ల, పల్నాడు జిల్లా, ఆగస్టు 23;**
మాచర్ల పట్టణంలోని 11వ వార్డులో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం టీడీపీ శ్రేణుల మధ్య ఉత్సాహంగా కొనసాగింది.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రతి ఇంటినీ సందర్శిస్తూ ప్రజలను ఆత్మీయంగా పలకరించారు. ఈ రెండేళ్ల పరిపాలన కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ, వారి సూచనలు, అభిప్రాయాలను వింటూ ముందుకు సాగారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు,ప్రభుత్వంచేపడుతున్నఅభివృద్ధికార్యక్రమాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 11వ వార్డులో టీడీపీకి ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ, కార్యకర్తలఉత్సాహం పార్టీకి మరింత బలాన్నిచ్చింది. ఈ కార్యక్రమంలో 11వ వార్డు .కృష్ణ బాలాజీ కాలనీ లో కూటమి నాయకులు చెన్నయ్య, మాజీ కాన్సిలర్ అంకాలమ్మ ,పూర్ణచంద్రరావు ,అంజి ,వల్లేపు భాస్కర్, మాచర్ల నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి చల్లా రాజారత్నం, బత్తుల చెన్న, మల్లెల శివ, తులసి నాయక్, ప్రవీణ్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.
ఇంటింటికీ తెలుగుదేశం ప్రజలతో మమేకం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగ అభివృద్ధే మా ధ్యేయం!

# వి ఎన్ సరళమ్మ, ఎన్ రామ సుబ్బారెడ్డి సేవా ట్రస్టు ద్వారా అన్నదానం, దుప్పట్లు పంపిణీ.

- ప్రధాన గేటు నిర్మాణం కు భారీ విరాళం
- ట్రస్ట్ అధినేత వి యన్ విశ్వనాథరెడ్డి.
- ప్రధాన కార్యదర్శి వత్తలూరు చెన్నమరెడ్డి శివకుమార్ రెడ్డి



**రైల్వే కోడూరు జన సముద్రం ఆగస్టు, 23:రైల్వే కోడూరు నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్, లోకేష్ బాబు:**
ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం కొర్లకుంట గ్రామపంచాయతీ గ్రామ వాస్తవ్యులు వి ఎన్ సరళమ్మ, వి యన్ రామ సుబ్బారెడ్డి సేవా ట్రస్టు ద్వారా వారి తనయుడు వి ఎన్ విశ్వనాథరెడ్డి మిత్రులు వత్తలూరు చెన్నమ రెడ్డి శివకుమార్ రెడ్డి, నాని రెడ్డి, శ్రీహరి , కాశిరెడ్డి, లు ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం సందర్శించి, అందరికీ దుప్పట్లు పంపిణీ చేసి భారీ అద్భుత అన్నదానం ఏర్పాటు చేసి అందరి ఆకలి తీర్చి జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమ ప్రధాన గేటు నిర్మాణం కొరకు భారీ విరాళం అందజేసి వి.ఎన్ సరళమ్మ,వి. ఎన్ రామసుబ్బారెడ్డి, సేవా ట్రస్ట్ ఉండే విధంగా గేట్ నిర్మాణం చేయాలని భారీ విరాళాలు అందించారు
అందరి ఆకలి తీర్చి గోప్పా సేవా గుణం చాటుకున్నారు

# శ్రావణ బహుళ ఏకాదశి ఆదివారం లోక కళ్యాణార్థం గోదావరి నదీ మాతకు దివ్య హారతులు.




**జనసముద్రం న్యూస్ ఆగస్టు 23**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

దివ్య క్షేత్రం భద్రాద్రిలో వైకుంఠ ఏకాదశి నుండి లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న గోదావరి గోదావరి నదీహారతి ఈరోజు శ్రావణ బహుళ ఏకాదశి నాడు గోదావరి మాతకు దివ్యహారతులు సమర్పించడం జరిగింది.

ముందుగా గణపతి పూజ నిర్వహించి అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి, గోదావరి మాతకు అష్టోత్తర శతనామాచన నిర్వహిస్తుండగా, హాజరైన భక్తులు జైశ్రీరామ్, గోదావరి మాతకు జయహో అంటూ భక్తితో నినదించారు.

భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహత్కార్యంలో పురోహిత సంఘ అధ్యక్షులు రామావఝుల రవికుమార్, రాయప్రోలు. సత్యప్రసాద్ శర్మ, పాపుకొల్లు.వీరభద్ర శర్మ, చంద్రశేఖర్ శర్మ, బుక్కపట్నం. రామాచార్యులు,



కంజర్ల. సుబ్రహ్మణ్య ఆచార్యులు, తేజా శర్మ, విహెచ్చి తిరుపతిరావు, పివిన్వి రెడ్డి, శివ తదితరులు హారతులు సమర్పించగా, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రవికుమార్ లక్ష్మి దంపతులు సమర్పించిన ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. శాంతి మంత్ర పఠనంతో హారతి కార్యక్రమం ముగించడం జరిగింది. సర్వేజనా సుఖినోభవంతు.

## ఏకాదశి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ.. మరియు స్వామి వారికి పంచామృత అభిషేకం, ముడుపు సమర్పణ ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ




**జన సముద్రం న్యూస్ జగిత్యాల జిల్లా ఆగస్టు: 23**

భానుమసురే శ్రావణ మాసం శుక్ల పక్షం ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం

**సూర్య భగవానుని విశిష్టత :**

ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం

ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.

తదియ:పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు

యిట్టి కార్యక్రమములో

ఫౌండర్ &ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్,సహాయ కోశాధికారి గోపి,భారతాల రాజసాగర్, వేముల రాజేష్,గాజుల మహేష్ -మాధవి, ప్రవీణ్ కుమార్, హరికృష్ణ, వేముల రాజేష్, రవి -సునీత, యాంసాని శంకరయ్య, ఆడెపు శ్రీనివాస్ -అనురాధ, ప్రవీన్ కుమార్, మారుతి, అలిమేలా సత్యనారాయణ, సిరిపురపు గంగాధర్ అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే




**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 23**

విజయపురిసౌత్: మాచర్ల మండలం కొత్తపల్లి గ్రామంలో నూతన వధూ వరులను ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఆశీర్వదించారు.ఆదివారం కొత్తపల్లి గ్రామంలోని మాజీ సర్పంచ్, టీడీపీ నేత ముడావత్ రాములు నాయక్ కుమారుడు వాసు నాయక్- శైలజ ల వివాహ వేడుకకు ఎమ్మెల్యే హాజరై వధూ వరులకు శుభాకాంక్షలు తెలిపారు.ముందుగా కొత్తపల్లి గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కు బాణసంచా కాలుస్తూ ఘన స్వాగతం పలికారు.ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి పెళ్లిరోజు కూడా ఆగస్టు 23 వ తేదీనే కావడం తో కూటమి నేతలు ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ముడావత్ శ్రీను నాయక్,అల్లం కొండారెడ్డి,అరికట్ల రంగారెడ్డి, గుండెబోయిన శ్రీను యాదవ్,వెండి నాగేశ్వరావు,వెండి గోవిందు,యాదగిరి వెంకట్రావు,కాలే లూర్దు,ఆలేటి జయరాజు,గంటా శ్రీను యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పశువేమల గ్రామంలో జరిగిన “ఇంటింటికీ తెలుగుదేశం“ కార్యక్రమం.

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, ఆగష్టు 23;**




తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పశుముల గ్రామంలో “ఇంటింటికీ తెలుగుదేశం“ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పోచిమళ్ళ బాబు, దోసపాటి పెద్ద కాశయ్య , దోసపాటి నాగేశ్వరరావు , పండ్ల మల్లయ్య , టీడీపీ కుటుంబ సభ్యులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామాల అభ్యున్నతి, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను “ఇంటింటికి తెలుగుదేశం“ కార్యక్రమం ద్వారా ప్రజలకు వివరించడం జరిగింది.

# 32 నెలల సేవలకు వీడ్కోలు.. కొందుర్గు ఎస్‌హెచ్‌ఓగా వరప్రసాద్

**కడ్తాల్ న్యూస్ (ఆగస్ట్ 23)జనసముద్రం**

కడ్తాల్ పోలీస్ స్టేషన్‌లో గత 32 నెలలుగా అడ్మిన్ ఎస్ఐగా నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణతో విధులు నిర్వహించిన శ్రీ వరప్రసాద్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కొందుర్గు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం కడ్తాల్ పోలీస్ స్టేషన్‌లో పోలీస్ సిబ్బంది ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు.

32 నెలలుగా స్టేషన్‌లో విధులు నిర్వహించిన వరప్రసాద్‌తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ కడ్తాల్ పోలీస్ సిబ్బంది భావోద్వేగానికి గురయ్యారు. ఆయన సేవలను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలిపారు.

వరప్రసాద్ తన పదవీకాలంలో పలు ఎన్నికల బందోబస్తులు, వినాయక చవితి, దసరా తదితర పండుగల సందర్భంగా బందోబస్తు విధులను సమర్థవంతంగా నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విధులు నిర్వహించడంలో కీలకంగా వ్యవహరించారు. అలాగే పలు క్లిష్టమైన కేసుల దర్యాప్తులో చురుకుగా వ్యవహరించి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేశారు. పోలీస్ స్టేషన్



రికార్డుల నిర్వహణతో పాటు సిబ్బంది సంక్షేమంలోనూ ఆయన పాత్ర ప్రశంసనీయమని సిబ్బంది పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కడ్తాల్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో బదిలీలు సహజమైన ప్రక్రియ అని, ప్రతి బదిలీ కొత్త అనుభవాలతో పాటు మరిన్ని బాధ్యతలను తీసుకొస్తుందని అన్నారు. కొందుర్గు ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు చేపడుతున్న వరప్రసాద్ ప్రజలకు మరింత చేరువై నిజాయితీగా సేవలు అందించాలని ఆకాంక్షించారు.

ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, మంచి పదోన్నతులు పొందాలని, కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు.

కడ్తాల్ పోలీస్ స్టేషన్‌లో వరప్రసాద్ అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పోలీస్ సిబ్బంది పేర్కొన్నారు.

# గర్భగుడిలో ఉండాల్సిన అర్చకుడు లీగల్ సెక్షన్‌లో ఏంటీ?

**- దేవదయ శాఖ కమిషనర్ ఆర్డర్ ఉన్నాయా?**
**కొంతమంది భక్తులు దీనిపై దేవదాయ శాఖ కమిషనర్ కి కొన్ని అర్జీలు ఇవ్వడం జరిగింది మరి ఆలయం నుంచి ఏమి సమాధానం రాలేదని భక్తులు ఎదురుచూస్తున్నారు**
**- నేడు జరగనున్న ట్రస్ట్ బోర్డు సమావేశంలో దీనికి సమాధానం దొరుకుతుందా?**

**జనసముద్రం న్యూస్ /ఏలూరు జిల్లా ఆగస్టు 23/ టి రమేష్.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో లీగల్ సలహాదారుల నియామకం మరొకసారి వివాదంగా మారింది.

ఈరోజు జరుగుతున్న ట్రస్ట్ బోర్డ్ సమావేశంలో ఈ అంశంపై ప్రధానంగా చర్చ జరగనుంది. కొద్దికాలంగా జరుగుతున్న పరిణామాలు భక్తులను విస్మయానికి గురిచేస్తున్నాయి. దేవాదాయ శాఖ నిబంధనలు, ఆగమ శాస్త్ర సూత్రాలను పక్కన పెట్టి.. ఆలయంలోని మూలవిరాట్టుకు నిత్య కైంకర్యాలు చేయాల్సిన అర్చకుడిని దశాబ్దాలుగా ‘లీగల్ సెక్షన్‘ బాధ్యతల్లో కొనసాగిస్తుండటం ఇప్పుడు పెద్ద దుమారమే రేపుతోంది. అసలు గర్భగుడిలో ఉండాల్సిన వ్యక్తి కోర్టు కేసులు, లీగల్ ఫైల్స్ చూసే స్థాయికి ఎలా ఎదిగారనే దానిపై ఇప్పుడు సర్వత్రా చర్చ నడుస్తోంది నిబంధనల ఉల్లంఘన దేవాదాయ




శాఖ నిబంధనల ప్రకారం ఏ దేవస్థానంలోనైనా లీగల్ సలహాదారు లేదా ఆ విభాగాన్ని నిర్వహించాలంటే అర్హత కలిగిన న్యాయవాది (ఎల్.ఎల్.బి పూర్తి చేసి బార్ కౌన్సిల్‌లో నమోదైన వారు) ఉండాలి. అంతేకాకుండా ఈవో ప్రతిపాదన, ట్రస్ట్ బోర్డు ఆమోదం, దేవాదాయ శాఖ కమిషనర్ గ్రీన్ సిగ్నల్ వంటి కఠినమైన ప్రక్రియ ఉంటుంది.

అయితే, ఇక్కడ ఇవేమీ పట్టించుకోకుండా లక్ష్మీపురం సంతాన వేణుగోపాల జగన్నాథ స్వామి ఆలయానికి అర్చకుడిగా నియమితులైన రొంపిచర్ల హనుమంత ఆచార్యులను ప్రధాన దేవస్థానంలోని లీగల్ సెక్షన్‌కు అంకితం చేశారు. దీనికి అప్పట్లోనే దేవస్థానం ఈవో స్వయంగా కమిషనర్‌కు పంపిన నివేదిక (RC.NO.B1/1826/2010,తేదీ: 07-08-2010) లో ఆయన్ను “అర్చకుడు - లీగల్ సెక్షన్“ గా పేర్కొనడమే స్పష్టమైన సాక్ష్యం. దాదాపు 15 సంవత్సరాలుగా ఇదే తంతు కొనసాగుతుండటం గమనార్హం.లక్ష్మీపురం ఆలయంలో దేవునికి నిత్య పూజలు, కైంకర్యాలు నిర్వహించాల్సిన అర్చకుడు లీగల్ పనుల్లో బిజీగా ఉండటం వల్ల స్థానిక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్య పూజ్యులకు ఆటంకం కలుగుతోంది.గతంలో ఇదే అర్చకుడి వ్యవహారశైలిపై అప్పట్లో ఈవోగా ఉన్న భ్రమరాంబ తీవ్ర విచారణ జరిపించి, ప్రభుత్వానికి నివేదిక కూడా ఇచ్చారనే వార్తలు ఇప్పుడు బయటకు వస్తున్నాయి. అటువంటి వ్యక్తిని మళ్లీ వెనుక నుండి నడిపిస్తూ లీగల్ బాధ్యతల్లో కొనసాగించడం వెనుక అసలు మర్మమేంటి? టోల్‌గేట్, కొబ్బరి చెక్కల టెండర్ల రికార్డులపై నిలదీస్తే అధికారులు ఎందుకు దాటవేస్తున్నారు.?

ఈ ప్రశ్నలకు ఈరోజు ట్రస్ట్ బోర్డు సమావేశంలో సమాధానం దొరుకుతుందా లేక మరోసారికి వాయిదా వేస్తారనేది వేచి చూడాలి. దేవస్థాన పవిత్రతను కాపాడటానికి, ఆలయ సంప్రదాయాలను నిలబెట్టడానికి దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని ఈ ‘లీగల్‘ అర్చకుడిపై సమగ్ర విచారణ జరపాలని భక్తులు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన షేక్ మహమ్మద్ కుటుంబానికి టిడిపి 5 లక్షల ఆర్థిక సహాయం.

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,ఆగస్టు23:**



ఒంటిమిట్ట టౌన్, దిగువ వీధికి సంబందించిన టీడీపి కార్యకర్త షేక్ మహమ్మద్ రఫీ 40 రోజుల కిందట ఆక్సిడెంట్ లో చనిపోవడం జరిగింది.అతనికి పార్టీ తరపున 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వడం జరిగింది.దీనిని ఆదివారం స్వయంగా రాజంపేట టీడీపి ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు వారి ఇంటికి వెళ్లి వాళ్ళ భార్య ఆసియా చేతుల కి ఇచ్చి ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహ రెడ్డి, జడ్పీటీసీ ముద్దు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు, ఈశ్వరయ్య, ఎస్ వి రమణ,పత్తి సుబ్బారాయుడు, డాక్టర్ జిలాని, ఖాదర్ బాషా, సలాబాద్ బుజ్జి, ప్రతాప్ రెడ్డి, బాలకృష్ణ,గజ్జల శ్రీనివాస రెడ్డి,గిరీష్,తదితర టీడీపి నాయకులు పాల్గొన్నారు.

